క్లుప్తంగా

నవోదయలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కోస్గి రూరల్: వట్టెం జవహర్ నవోదయ పాఠశాలలో ప్రవేశాలకు మండలంలోని విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని మండల విద్యాధికారి శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం నవోదయ స్కూల్ ఆర్గనైజర్ ప్రశాంత్ మండల కార్యాలయంలో ప్రవేశపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 29 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలని ప్రవేశ పరీక్ష డిసెంబర్ 29న ఉంటుందన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెంది 5వ తరగతి చదువుతున్న విద్యార్థి, విద్యార్థులు మాత్రమే దరఖాస్తుల చేసుకోవాలని సూచించారు.

పెయింటర్లకు రుణాలు మంజూరు చేయాలి

మరికల్: పేదరికంతో జీవనం సాగిస్తున్న పెయింటింగ్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం వడ్డీలేని రుణాలు మంజూరు చేయాలని పెయింటింగ్ సంఘం జిల్లా కార్యదర్శి మకం శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని భవనాలకు పెయింటింగ్ వేస్తున్న కార్మికులను ప్రభుత్వాలు గుర్తించడం లేదన్నారు. జిల్లాలో 150 మందికి పైగా పెయింటింగ్ కార్మికులు ఉన్నారని, అందరూ పని చేస్తే తప్ప కుటుంబం గడవని పరిస్థితి ఉందన్నారు. పెయింటింగ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం వడ్డీలేని రుణాలు అందజేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రవి, రాజు, వసంత్, బాబాలు పాల్గొన్నారు.

నందిపాడ్‌లో కొడిపీర్ల సవారీ



మద్దూరు: మండలంలోని నందిపాడ్‌లో గురువారం రాత్రి నబిసాబ్, లాల్‌సాబ్, హుస్సేన్ సాబ్ కొడి పీర్ల సవారీ ఘనంగా కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు కందుర్లు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. మద్దూరు, కోస్గి, దౌల్తాబాద్ తదితర మండలాల నుంచి ప్రజలు తరలివచ్చి సవారీని తిలకించారు. పురుషులు అగ్నిగుండం చుట్టు అలాయ్ బలాయ్ అడారు. మహిళలు బొడ్డెమ్మలు వేశారు.

నిందితులపై చర్యలు తీసుకోవాలి

మరికల్: రాష్ట్ర ఎన్నారై అడ్వైజరీ కమిటీ సభ్యుడు నంగి దేవేందర్‌రెడ్డిపై దాడి చేసిన నిందితులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, మధు శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఇతర దేశాల్లో వివిధ కారణాలతో మరణించిన ఎన్నారైలకు రూ. 5 లక్షలు అందజేసింది ఒక కాంగ్రెస్ ప్రభుత్వమేన్నారు. ఇది గుర్తించని బీఆర్‌ఎస్ నాయకులు దేవేందర్‌రెడ్డిపై భౌతిక దాడి చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. దాడికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బీజేపీలోకి చేరికలు

నర్వ: ప్రధాని మోదీ అందిస్తున్న సుపరిపాలనకు ఆకర్శితులై అనేక మంది కార్యకర్తలు బీజేపీలో చేరుతున్నట్లు నర్వ బీజేపీ మండల అధ్యక్షుడు అజిత్‌సింహారెడ్డి అన్నారు. శుక్రవారం నాగిరెడ్డిపల్లికి చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు ఎంపీ డీకే అరుణ సమక్షంలో బీజేపీ కండువా కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారిలో ముత్త రామాంజనేయులు, వినోద్, శ్రీకాంత్, చంద్రరాయుడు, బాలు తదితరులు ఉన్నారు.

కొత్తపల్లిలో ఈదమ్మ ఉత్సవాలు



కొత్తపల్లి: మండల కేంద్రంలో ఈదమ్మ తల్లి ఉత్సవాలను శుక్రవారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఊర బావి నుంచి మేళతాళాల మధ్య జల్ది ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పంచామృతాభిషేకం, పసుపు, కుంకుమాభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు మొక్కులు చెల్లించుకున్నారు.

టీఎల్‌ఎంతో విద్యాబోధన చేయాలి

నారాయణపేట రూరల్: మూస ధోరణికి స్వస్తి పలికి టీఎల్‌ఎం ఉపయోగిస్తూ ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబోధన చేయాలని ఏంఈఓ బాలాజీ అన్నారు. ఎక్లాస్‌పూర్‌లోనిలోని యూపీఎస్ పాఠశాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదిలో విద్యార్థుల స్థాయిని పరిశీలించి టీచర్లకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో హెచ్ ఎం, టీచర్లు పాల్గొన్నారు.

నిర్మించారు.. వదిలేశారు

- అలంకారప్రాయంగా డైనింగ్ హాల్
- కిచెన్‌కు దూరంగా నిర్మాణం
- ఎండలోనే భోజనం చేస్తున్న విద్యార్థులు



చెట్ల కింద భోజనం చేస్తున్న విద్యార్థులు

ధన్వాడ: మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్మించిన డైనింగ్ హాల్ అలంకరణ ప్రాయంగా మారింది. విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసేందుకు ప్రభుత్వం మన ఊరు–మన బడి కింద రూ.13 లక్షలతో పెద్ద డైనింగ్ హాల్‌ను నిర్మించింది. అయితే నిర్మాణం పూర్తై రెండేళ్లు కావొస్తున్నా నేటికీ విద్యాశాఖ అధికారులు దానిని వాడుకలోకి తీసుకురావడం లేదు. దీంతో రూ.లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన డైనింగ్‌హాల్ నిరుపయోగంగా మారడంతో విద్యార్థులు చెట్ల కింద ఎండలో కూర్చొని భోజనం చేస్తున్నారు. చుట్టు పందులు, కుక్కలు విద్యార్థులు తినే సమయంలో ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. విద్యార్థులు వాటిని పక్కన పెట్టకొని భోజనం చేయాల్సిన పరిస్థితి. డైనింగ్‌హాల్‌తో పాటు తాగు, వాడుకునేందుకు ఏర్పాటు చేసిన కొళాయిలు విరిగిపోయి శిధిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు.

స్టోర్ రూమ్‌గా వినియోగం

రూ.లక్షలు ఖర్చు చేసిన నిర్మించిన డైనింగ్‌హాల్‌ను ప్రారంభించకపోవడంతో అధికారులు దానిని స్టోర్ రూమ్‌గా వాడుకుంటున్నారు. డైనింగ్ హాల్ పూర్తి అయి పాఠశాలకు అప్పగించి రెండేళ్లు అవుతుంది. అప్పటి నుంచి నేటీవరకు డైనింగ్‌హాల్‌లో భోజనం



నిరుపయోగంగా డైనింగ్ హాల్

చేసేందుకు విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేవు. కూర్చొని తినేందుకు టేబుల్స్ ఇతర సామగ్రి ఇప్పటి వరకు రాలేదు. దీంతో విద్యాశాఖ అధికారులు కూడ పట్టించుకోవడం మానేశారు.

కిచెన్ షెడ్‌కు దూరంగా నిర్మాణం

డైనింగ్ హాల్‌ను కిచెన్ షెడ్ పక్కన నిర్మాణం చేసి ఉంటే భోజనం వండిన తరువాత నిర్వాహకులు అందులో విద్యార్థులను కూర్చొపెట్టి వడ్డించే అవకాశం ఉండేది. కానీ కిచెన్ షెడ్‌కు దాదాపు 100 మీటర్ల దూరంలో నిర్మాణం చేపట్టారు. వండిన వంటలను అక్కడకు తీసుకెళ్లే పరిస్థితి లేదు. దీంతో విద్యార్థులకు తిప్పలు తప్పడం లేదు. వర్షం పడితే ఇక అంతే సంగతి. వర్షంలో తడుచుకుంటూ భోజనం పెట్టుకొని తరగతి గదుల్లోకి వెళ్లి భోజనం చేయాల్సి వస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి డైనింగ్‌హాల్‌ను వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్తులు, విద్యార్థుల తల్లితండ్రులు కోరుతున్నారు.

చెట్ల కింద భోజనం చేస్తున్నాం



రోజు అన్నం పెట్టుకొని చెట్ల క్రింద కూర్చొని భోజనం చేస్తాం. తినే సమయంలో పందులు, కుక్కలు చుట్టు చేరి ఇబ్బందులు పెడుతున్నాయి. వర్షం పడితే క్లాస్ రూమ్‌లోకి వెళ్లి తింటాం. త్వరగా డైనింగ్‌హాల్‌ను అందుబాటులోకి తీసుకొస్తే బాగుంటుంది.

– శ్రీవర్ధన్, 8వ తరగతి, బాలుర ఉన్నత పాఠశాల

అందుబాటులోకి తేవాలి



మన ఊరు–మన బడి కింద పాఠశాలలో డైనింగ్‌హాల్ నిర్మించి రెండేళ్లు అవుతుంది. అయినా నేటికీ వాడుకలోకి తీసుకురాలేదు. దీంతో విద్యార్థులు రోజు ఇబ్బందులు గురవుతున్నారు. వెంటనే డైనింగ్‌హాల్‌ను అందుబాటులోకి తేవాలి.

– ఇర్ఫాన్, స్థానికుడు, ధన్వాడ

సామగ్రి ఇంకా రాలేదు

డైనింగ్‌హాల్ నిర్మించినా అందులోకి సామగ్రి అధికారులు ఇంక పంపించలేదు. అంతే కాకుండా కిచెన్ షెడ్‌కు డైనింగ్‌హాల్‌కు దూరంగా నిర్మించడంతో విద్యార్థులు అక్కడకు వెళ్లి తినేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఏదిఏమైనా త్వరలోనే డైనింగ్‌హాల్ వినియోగంలోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటాం.

– నరసింహాచారి, హెచ్‌ఎం, బాలుర ఉన్నత పాఠశాల, ధన్వాడ

ఇందిరమ్మ ఇళ్లతో పేదల కళ్లలో ఆనందం

మరికల్: ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లతో పేదల కళ్లల్లో ఆనందం చూస్తున్నామని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూర్యమోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో శనివారం ఇందిరమ్మ ఇళ్లకు ఎంపీడీఓ కొండన్నతో కలిసి భూమిపూజ చేశారు. ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే ఇళ్లు నిర్మించుకోవాలని సూచించారు. దశల వారిగా బిల్లులు మంజూరు చేస్తామన్నారు. ఇళ్లు మంజూరు కాని వారికి రెండో విడతలో అర్హులను గుర్తించి అందజేస్తామన్నారు. కార్యక్రమంలో విజయ్‌కుమార్‌రెడ్డి, మల్లేష్, రవి, రామకృష్ణారెడ్డి, రాఘవేందర్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ

నారాయణపేట రూరల్: మండలంలోని జాజాపూర్ గ్రామానికి మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి యువజన నాయకులు కోట్ల రవీందర్ రెడ్డి శుక్రవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా



జాజాపూర్‌లో భూమిపూజ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మాట్లాడుతూ.. పేదల సొంతింటి కల నెరవేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈ క్రమంలో గ్రామానికి మొదటి విడతలో 53 ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. సొంత స్థలం ఉన్న వారికి రూ.5లక్షలు, ఉచిత ఇసుక అందిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు కాంతు, రాములు, నర్సింలు, గోవిందు పాల్గొన్నారు.

ఎస్సీ కమ్యూనిటీకి స్థలపత్రాల అందజేత

నర్వ: మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీకి సంబంధించిన స్థల సమస్యను మంత్రి డా.వాకిటి శ్రీహరి పరిష్కరించారు. అంబేద్కర్ నగర్‌లో కమ్యూనిటీ కేంద్రానికి ఆనుకొని ఉన్న ప్లాట్‌ను కమ్యూనిటీకి అందించాలని నాయకులు సూచించడంతో సదరు ప్లాట్ యజమాని అంగీకరించలేదు. దీంతో మంత్రి అతనితో మాట్లాడి వేరే చోట ప్లాట్ కేటాయించేలా ఒప్పించి దానికి సంబంధించిన ధృవపత్రాలను శుక్రవారం నర్వ మండల నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రికి ఎమ్మార్పీఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీసం చెన్నయ్యసాగర్, నాయకులు కృష్ణారెడ్డి, ఆనంద్, శరణప్ప, కృష్ణయ్య, కురుమూర్తి, కట్ట నర్సింములు పాల్గొన్నారు.

అందుబాటులో యూరియా

మాగనూర్/కృష్ణా: మండల కేంద్రంలో గల సీపీఏసీఎస్‌లో 2100 బస్తాల యూరియా, ఆగ్రో రైతు సేవ కేంద్రంలో 900 బస్తాల యూరియా అందుబాటులో ఉందని మాగనూర్ మండల వ్యవసాయ అధికారి సుదర్శన్‌గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ఎలాంటి అసత్య వార్తలు నమ్మకుండా అందుబాటులో ఉన్నా యూరియాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు భవిష్యత్తు అవసరాల నిమిత్తం ముందుగానే ఎరువులు కొని భద్రపరుస్తున్నారని అలా చేయకుండా ప్రస్తుత అవసరం నిమిత్తం యూరియాను తీసుకోవాలని సూచించారు.

సమయపాలన పాటించాలి

కృష్ణా: ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఎంఈఓ నిజాముద్దీన్ సూచించారు. శుక్రవారం ఆయన మండలంలోని గుర్జాల్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు, సమయపాలన, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆయన వెంట కాంప్లెక్స్ హెచ్‌ఎం కిశోర్‌కుమార్, హెచ్‌ఎం గంగాధర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

మొసలి హెచ్చరిక బ్యానర్ ఏర్పాటు



మాగనూర్: మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదురుగా ఉన్న సామన్ చెరువులో గత కొన్ని రోజులుగా మొసలి కనిపిస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో అధికారులు శుక్రవారం చెరువు దగ్గర మొసలి హెచ్చరిక బ్యానర్ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం చెరువులో ఎక్కువగా నీరు ఉండటంతో మొసలిని పట్టుకోవడం అసాధ్యమన్నారు. అందుకే చెరువు వద్ద హెచ్చరిక బ్యానర్‌ను ఏర్పాటు చేసినట్లు ఫారెస్టు రెంజ్ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు.

సీఎం సభకు బస్సులు.. ప్రయాణికులకు తిప్పలు



నాగర్ కర్నూలు జిల్లా జటప్రోలులో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి సభకు అధికారులు నారాయణపేట డిపో నుంచి పెద్ద సంఖ్యలో బస్సులను తరలించారు. దీంతో సరిపడా బస్సులు లేక ప్రయాణికులు, విద్యార్థులు గమ్య స్థానాలకు చేరుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సభకు దాదాపు 35 బస్సులను డిపో నుంచి తరలించారు. మక్తల్, మహబూబ్ నగర్, కోస్గి రూట్లలో తగినన్ని సర్వీసులు నడవకపోవడంతో జనాలు కిక్కిరిసి ప్రయాణం చేశారు. బస్సులు లేవని తెలిసిన ఆటో, జీపు డ్రైవర్లు ఇష్టారీతిగా డబ్బులు వసూలు చేసి జేబులు నింపుకున్నారు. – నారాయణపేట రూరల్

ఇసుక ట్రాక్టర్లు, జేసీబీ పట్టివేత

మద్దూరు: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లను ఒక జేసీబీని పోలీసులు పట్టుకున్నారు. నిడ్జింత వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఎస్‌ఐ విజయ్‌కుమార్ తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్లు కావాలి నర్సింహులు, కావాలి అంజిలప్ప, బాల్‌రెడ్డి, కావాలి శ్రీనివాస్‌లను, జేసీబీ డ్రైవర్ కొట్టం మాధవరెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృతి

మరికల్: మేత కోసం వెళ్లిన గేదె ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందింది. మండలంలోని మాద్వార్ గ్రామానికి చెందిన కుర్మయ్య మేత కోసం పశువులను వదిలాడు. ఓ గేదె రాంక్రిష్ణాయ్య పల్లి రహదారి పక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దగ్గరకు వెళ్లగా విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. మరణించిన గేదె విలువ రూ.70 వేలు ఉంటుందని, ప్రభుత్వమే తనను ఆదుకోవాలని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు

మద్దూరు: మండలంలోని పల్లెగడ్డతాండా, దోరేపల్లి, గుండెనాయక్‌తాండా, జాదరావ్‌పల్లి, పల్లెర్ల, చంద్రనాయక్‌తాండా, మేడికుంట తాండా, చింతల్‌దిన్నే, నాగంపల్లి, దమ్‌గాన్‌పూర్, పర్సపూర్, ఖాజీపూర్ గ్రామాల్లో శుక్రవారం పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న ఏకైక ఉపాధ్యాయ సంఘం పీఆర్‌టీయూ అని అన్నారు. కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షుడు భాస్కర్, ప్రధాన కార్యదర్శి సూర్యప్రకాష్, అనిల్‌కుమార్, తిరుపతిరెడ్డి, నగేష్‌గౌడ్, రవికుమార్ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



దామరగిద్ద: ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న మౌలిక వసతుల కల్పన వంటి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం విద్యార్థులతో కలిసి ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని, సింగారం చౌరస్తాలో కొనసాగుతున్న గురుకుల పాఠశాలకు సొంత భవనం మంజూరు చేయాలని, విద్యార్థులకు ఉచిత బస్ పాస్‌లు కల్పించాలని డిమాండ్ చేశారు.

ఎరువులు తక్షణమే సరఫరా చేయాలి

మక్తల్: రైతులకు అవసరమయ్యే ఎరువులను తక్షణమే సరఫరా చేయాలని , రైతులపై వివక్షత చూపితే సహించే ప్రసక్తేలేదని మక్తల్ మాజీ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం మక్తల్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. రైతుల సంక్షేమానికి కృషి చేస్తామని చెప్పిన ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందన్నారు. పది రోజుల నుంచి యూరియా కోసం రైతులు పాసు పుస్తకాలతో కార్యాలయాల ముందు పడిగాపులు కాస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. సీఎంరేవంత్‌రెడ్డి ఏపీ సీఎం చంద్రబాబుతో చేతులు కలిపి రైతులను కష్టాల పాలు చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే రైతులకు అవసరమైన ఎరువులు అందించాలని లేని పక్షంలో



రాస్తారోకోలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు రాజుల ఆశిరెడ్డి, నర్సింహగౌడ్, అరవింద్ కుమార్, చిన్నహన్మంతు, శివరాజ్ పటేల్, మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

‘బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకుందాం’

కొత్తపల్లి: రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి సత్తా చాటాలని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సూచించారు. శుక్రవారం కొత్తపల్లి మండలంలోని దుప్పడి గట్టులో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ఓడించి బీఆర్ఎస్‌కు పట్టం కట్టేలా సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు, కార్మికులు, విద్యార్థులు, మహిళలు అన్ని వర్గాల ప్రజలు సంక్షేమ ఫలాలు అందక ఇబ్బంది పడుతున్నారని మండిడ్డారు. కాంగ్రెస్ ఇప్పటికే 420 హామీలు, 6గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమై ప్రజల్లో చులకన అయిందని ఎన్నికల అనంతరం రైతు భరోసా ఎత్తి వేస్తారని జోస్యం చెప్పారు. ప్రజల్లో బీఆర్ఎస్ పట్ల కేసీఆర్ పట్ల ఆదరణ పెరిగిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కార్యకర్తలకు సూచించారు. అలాగే ఎన్నికల్లో నాయకులు,



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి

కార్యకర్తలు ఏ విధంగా వ్యవహరించాలో ప్రజలకు చేరువ కావాల్సిన వ్యూహాలను నరేందర్‌రెడ్డి వివరించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, వంచర్ల గోపాల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విరారెడ్డి, సీనియర్ నాయకులు సలీం, బసప్ప, శివకుమార్, రాంరెడ్డి, ఎక్కామేడ్ మల్లేశ్,రాములు, సుల్తాన్ పలు గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధికి నిధులు కేటాయించండి

మద్దూరు: పాలమూరు ఎంపీ డీకే అరుణ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ) రాష్ట్ర చైర్మన్‌గా బాధ్యత తీసుకున్న సందర్భంగా శుక్రవారం మండల బీజేపీ నాయకులు మహబూబ్‌నగర్‌లో ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ మండల అభివృద్ధికి ఎంపీ నిధులను కేటాయించాలని కోరారు. ఎంపీని కలిసిన వారిలో పార్టీ అధ్యక్షుడు శంకర్, నాయకులు వెంకటయ్య, ప్రతాప్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రాఘవేందర్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ అరుణకు సన్మానం

ఊట్కూరు: ఎంపీ డీకే అరుణ ఫుడ్ కార్పొరేషన్ అధ్యక్షులుగా నియామకం కావడంతో శుక్రవారం హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో ఊట్కూరు మండల బీజేపీ నాయకులు కలుసుకొని ఘనంగా సన్మానించారు. అనంతరం పగిడిమారి, వల్లంపల్లి, ఊట్కూరు గ్రామాల్లోని సమస్యలను ఎంపీకి వివరించి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి భాస్కర్, మాజీ సర్పంచ్ వల్లంపల్లి వెంకటరాములు, నాయకులు



ఎంపీ డీకే అరుణకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

కృష్ణయ్యగౌడ్, కోట అశోక్, భీంరెడ్డి, కృష్ణయ్యగౌడ్, వడ్డె వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వానపత్రిక అందజేత

దామరగిద్ద: మండలంలోని క్యాతన్‌పల్లి వీరభద్రేశ్వర స్వామి ఆలయంలో నూతనంగా నిర్మించిన వసతి గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు ఎంపీ డీకే అరుణకు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. నూతన గృహాలను ఎంపీ చేతుల మీదుగా ప్రారంభించాలని నిర్ణయించినట్లు ఆలయ కమిటీ సభ్యుడు తెలిపారు.

విద్యార్థినులను అభినందించిన మంత్రి

మాగనూర్: మక్తల్‌లో ఈనెల 13న నిర్వహించిన ఉమ్మడి జిల్లా ఉమెన్స్ సైక్లింగ్ పోటీల్లో మాగనూర్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు శ్రావణి, అఖిల (10వ తరగతి) ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు మాగనూర్ పీడీ రాకేష్‌శర్మ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులను పీడీ రాకేష్‌శర్మను మంత్రి వాకిటి శ్రీహరి ఆయన నివాసంలో శుక్రవారం అభినందించారు. జాతీయస్థాయిలో కూడా రాణించాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, పాఠశాల ఇన్‌చార్జి



విద్యార్థినులను అభినందిస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి

హెడ్మాస్టర్ బాబురెడ్డి, ఉపాధ్యాయులు వెంక్రటాములు, వాబయ్య తదితరులు పాల్గొన్నారు.

అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

మక్తల్: మక్తల్ సింగిల్ విండో కార్యాలయాన్ని శుక్రవారం అడిషనల్ కలెక్టర్ సచిత్ గంగ్వార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు పత్రికల్లో వచ్చిన కథనానికి స్పందించి తనిఖీ నిర్వహించారు. రైతులకు పంపిణీ చేసిన యూరియాకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. రికార్డుల్లో యూరియా లెక్కలు సక్రమంగా లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎరువుల కొరత రానివ్వొద్దని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి



రికార్డులను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ సచిత్ గంగ్వార్

జాన్ సుధాకర్, ఏఈ మిథిన్ చక్రవర్తి పాల్గొన్నారు.

రైతులకు న్యాయం చేయాలి

నారాయణపేట రూరల్: జీవో 69 ప్రకారం నిర్మిస్తున్న నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం న్యాయం చేయాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి డిమాండ్ చేశారు. మండలంలోని కోటకొండ సీపీఐ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండల రైతుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, వ్యవసాయంపై పెట్టిన పెట్టుబడికి రెట్టింపు ధరతో ధాన్యం కొని ధనవంతులు చేస్తామని మోసం చేస్తున్నారని విమర్శించారు. జిల్లాలో నిర్మిస్తున్న జీవో 69 పనుల్లో భూములు కోల్పోతున్న రైతులకు ప్రత్యామ్నాయంగా భూమిని కేటాయించాలని, లేకపోతే మార్కెట్ ధర ప్రకారం నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల అధ్యక్షుడిగా నారాయణ, ఉపాధ్యక్షుడిగా కాశన్నతో నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జయలక్ష్మి, నరసింహ, రాములు, ప్రశాంత్, వెంకటేష్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న యాదగిరి

రోడ్డు విస్తీర్ణాన్ని తగ్గించండి

మద్దూరు: మండలకేంద్రంలో రోడ్డు విస్తరణకు చర్యలు చేపట్టినట్లు పుర కమిషనర్ శ్రీకాంత్ తెలిపారు. పట్టణంలోని పాతబస్టాండ్ చౌరస్తా నుంచి చింతల్‌దిన్నే రోడ్డు వరకు ఇరువైపులా 35 పీట్లకు మార్కింగ్ వేయడంతో.. ఇళ్లు కోల్పోతున్న బాధితులు శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో పుర కమిషనర్‌ను కలిసి రోడ్డు విస్తీర్ణం తగ్గించాలని సూచించారు. స్పందించిన కమిషనర్ అందరి సహకారంతోనే రోడ్డు విస్తరణ చేపడతామని సూచించారు.



పుర కమిషనర్ మాట్లాడుతున్న బాధితులు